**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల శుక్రవారం 6 జూన్ 2025 పేజీలు : 6 వెల : 2.00

## కొత్తగూడెం స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి షురూ



భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి షురూ!

స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి షురూ కావడంతో ఆఫీసర్లు బిజీ బిజీగా మారారు. అశ్వారావుపేట మున్సిపాలిటీతో పాటు కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ లో వీలినం అయిన గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఓటర్లను జాబితాలోంచి తొలగించే పనిలో నిమగ్నమయ్యారు. గతంలో చేసిన ఓటర్ల జాబితాను సరిచూసుకోవాలని, పోలింగ్ ఆఫీసర్లు, సిబ్బంది జాబితాలోని వారు ఎవరైనా ట్రాన్స్ ఫర్స్ పై వెళ్లారా, వెళితే వారి స్థానంలో కొత్తవారిని తీసుకోని కొత్త జాబితాను సిద్ధం చేయాలంటూ ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రావడంతో వాటిని సరిచేస్తున్నారు. పది పంచాయతీలు విలీనం..జిల్లాలోని అశ్వారావుపేట మండలంలోని మూడు పంచాయతీలు కొత్తగా ఏర్పాటైన అశ్వారావుపేట మున్సిపాలిటీలో విలీనం అయ్యాయి. సుజాతనగర్ మండలంలో ఏడు పంచాయతీలను కొత్తగూడెం కార్పొరేషన్‌లో కలుపుతూ ప్రభుత్వం జీవో రిలీజ్ చేసింది. దీంతో ఈ పది గ్రామ పంచాయతీలకు సంబంధించి ఓటర్ల జాబితాలతో పాటు పోలింగ్ కేంద్రాలు, ఎంపీటీసీల మార్పులపై ఆఫీసర్లు కసరత్తు చేస్తున్నారు. కాగా, గతంలో 220 ఎంపీటీసీలు ఉండగా అశ్వారావుపేట మున్సిపాలిటీలో ఆరు ఎంపీటీసీలు విలీనం కావడంతో వాటిని తొలగించారు. ఇదే క్రమంలో కొత్తగా 22 ఎంపీటీసీలు ఏర్పడ్డాయి. దీంతో మొత్తం 236 ఎంపీటీసీలు ఫైనల్ అయ్యాయి. కాగా, కొత్తగూడెం కార్పొరేషన్ లో సుజాతనగర్ మండలంలోని ఏడు పంచాయతీలు విలీనం అయిన క్రమంలో ఆయా పంచాయతీల్లోని ఎంపీటీసీల డిలీషన్?కు సంబంధించి ప్రభుత్వం నుంచి జీవో రిలీజ్ కోసం జిల్లా పరిషత్ ఆఫీసర్లు ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉండగా కొత్తగా ఏర్పడిన భద్రాచలం జడ్పీటీసీతో కలిపి మొత్తం 22 జడ్పీటీసీలకు ఎన్నికలు జరుగనున్నాయి.ఎన్నికలు ఎప్పుడొచ్చినా రెడీ..సర్పంచుల పదవీ కాలం ముగిసి ఇప్పటికే ఏడాదిన్నర దాటింది. జడ్పీటీసీ, ఎంపీటీసీల పదవీ కాలం ముగిసి ఏడాది కావొస్తోంది. గతంలో రెండు, మూడుసార్లు ఎన్నికలంటూ ఆఫీసర్లు ఓటర్ల జాబితాతో పాటు పోలింగ్ ఆఫీసర్లు, సిబ్బంది జాబితా, బ్యాలెట్ పేపర్లను సిద్ధం చేసుకున్నారు. కానీ ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం నుంచి స్పష్టత రాలేదు. స్థానిక సంస్థలకు ఎన్నికలు లేకపోవడంతో కేంద్రం నుంచి వచ్చే ఫండ్స్ కూడా రావడం లేదు. దీంతో త్వరలో ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది.ఎంపీటీసీల పరిధిలో ఎన్ని పోలింగ్? కేంద్రాలు, ఏ ఏ గ్రామాలు వస్తాయనే వివరాలను నమోదు చేస్తున్నారు. గతంలో తయారు చేసిన పోలింగ్ ఆఫీసర్లు, సిబ్బందిలో ఎవరైనా ట్రాన్స్ ఫర్స్ , రిటైర్ అయ్యారా, అయితే వారి స్థానంలో కొత్త వారిని తీసుకొని వాటిని ఆన్ లైన్ పోర్టల్ లో నమోదు చేసేందుకు అవసరమైన వివరాలను సేకరిస్తున్నారు.

## ములుగు మున్సిపాలిటీలో 20 వార్డులు

### అభ్యంతరాలు ఉంటే వారం రోజుల్లో తెలపాలని కమిషనర్ సూచన



ములుగు మున్సిపాలిటీలో 20 వార్డులు
వారం రోజుల్లో అభ్యంతరాలు తెలపాలన్న కమిషనర్

ములుగు మున్సిపాలిటీలో 20 వార్డులుగా విభజిస్తూ మున్సిపల్ కమిషనర్ జే.సంపత్ ప్రతిపాదనలు రూపొందించారు. ఆయా వార్డుల్లోని ప్రజలకు అభ్యంతరాలు ఉంటే వారం రోజుల్లో తెలపాలని కమిషనర్ సూచించారు. ఈనెల 5 నుంచి 11వతేదీ లోపు సూచనలు, సలహాలు, అభ్యంతరాలు తెలపాలని, లేనట్లయితే ఇదే ఫైనల్ గా భావించబడుతుందన్నారు. ములుగు మున్సిపాలిటీలో వార్డుల వివరాలు.. 20 వార్డుల్లో మొత్తం 13920మంది ఓటర్లు ఉన్నారు.ఫస్ట్ వార్డులో జీవంతరావుపల్లి, గణేశ్ లాల్ పల్లి, 2వ వార్డులో పాల్సాబ్ పల్లి, గడిగడ్డ, 3వ వార్డు బెస్తవాడ, వడ్డెరవాడ, సుభాశ్‌నగర్, సఫాయివాడ, 4వ వార్డు లక్ష్మీనగర్, గాంధీ పార్క్‌ఏరియా, బస్టాండ్, డీఎల్‌ఆర్ ఫంక్షన్ హాల్, లిటిల్ ఫ్లవర్ స్కూల్ ప్రాంతాలు, 5వ వార్డు బృందావన్ కాలనీలోని కొంత భాగం, ఎస్సీ కాలనీ, 6వ వార్డులో కాపు వాడ, 7వ వార్డులో మాధవరావుపల్లి, వీవర్స్ కాలనీ, దుర్గా కాలనీ, 8వ వార్డు ప్రేమ్ నగర్, ప్రగతి కాలనీ, ఏరియా ఆస్పత్రి వెనక భాగం, ఆదర్శ కాలనీ, 9వ వార్డు కృష్ణా కాలనీ, బీసీ కాలనీ, సాధన స్కూల్, బండారుపల్లి మెయిన్ రోడ్డు ఏరియా, 10వ వార్డు బండారుపల్లిలోని హనుమాన గుడి, పోచమ్మ గుడి, మసీదు, మెయిన్ రోడ్డు, 11వ వార్డు బీరన్న టెంపుల్, సర్దార్ వల్లభాయ్ పటేల్ కాలనీ, మధర్ థెరిసా కాలనీ, అటల్ బిహారీ వాజ్ పేయి కాలనీ, 12వార్డులో మహాత్మా గాంధీ కాలనీ, మెయిన్ రోడ్డు ఏరియా, వివేకానంద, జవహార్ లాల్ నెహ్రూ కాలనీలు, 13వ వార్డులో జగ్జీవన్ రాం.సుభాశ్ చంద్రబోస్, భగత్ సింగ్ కాలనీలు, బండారుపల్లి మెయిన్ రోడ్డు14వ వార్డు ములుగులోని ఎంపీడీవో ఆఫీస్ ఏరియా, హనుమాన్ బస్తీ, చాకలి వాడ, ఫారెస్ట్, కలెక్టరేట్ ఆఫీస్ ఏరియా, 15వ వార్డు రంగారావుపల్లి, పోలీస్ స్టేషన్, కోర్టు ప్రాంతాలు, 16వ వార్డు నాయకపోడ్ కాలనీ, పైడిమల్లయ్య స్ట్రీట్, ఏపీజీవీబీ బ్యాంక్ ఏరియా, 17వ వార్డు శివాలయం వెనుక వైపు, ఎక్సైజ్ కార్యాలయం ఏరియా, 18వ ఫకీర్ వాడ, గొల్లవాడ, మార్కెట్ ఏరియా, 19 వీవర్స్ కాలనీ, పెద్దతల్లి టెంపుల్ ఏరియా, 20వ వార్డు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి ఏరియా, నాయకపు వాడలో కొంత భాగం, మున్సిపల్ ఆఫీస్ ఏరియాలు ఉన్నాయి.

## పెరుగుతున్న ప్రైవేట్ విద్యా దోపిడీ




**-అడ్డగోలుగా ఫీజులు వసూళ్లు..పుస్తకాలు బట్టలు ఇక్కడే కొనాలి...**
**-అమలుకు నోచుకొని విద్యాహక్కు చట్టం..పట్టించుకోని విద్యాశాఖ అధికారులు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 05 / మన వార్త జిల్లా ప్రతినిధి**

జిల్లాలో ప్రైవేట్ , కార్పొరేట్ విద్యాసంస్థలపై అధికారుల నియంత్రణ కరువైంది. ఏటా ఫీజులు పెంచుతూ భారీగా వసూలు చేస్తున్నా కనీస చర్యలు తీసుకునే వారు లేరు. విద్యార్థి సంఘాలు , తల్లిదండ్రులు విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకునే వారు లేదు.జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల్లో అడ్డగోలుగా ఫీజుల వసూళ్లు అధిక మయ్యాయి. పాఠశాలల్లోనే పుస్తకాలు , యూనిఫాంల విక్రయాలు. నిబంధనలతో ఇబ్బందులు..ఫీజుల భారం మోయలేక ఉక్కిరి బిక్కిరవుతున్న తల్లిదండ్రులుఎక్కడ అమలుకు నోచుకోని విద్యాహక్కు చట్టం..పట్టించుకోని జిల్లా విద్యాశాఖ అధికారులు. జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ , కార్పొరేట్ విద్యాసంస్థలపై అధికారుల నియంత్రణ కరువైంది. ఏటా ఫీజులు పెంచుతూ భారీగా వసూలు చేస్తున్నా కనీస చర్యలు తీసుకునే వారు లేరు. విద్యార్థి సంఘాలు , తల్లిదండ్రులు విద్యాశాఖ




అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకునే వారు లేదు. నామమాత్రంగా తనిఖీ చేసన్తా వదిలేస్తున్నారు. గుర్తింపు లేని పాఠశాలలపైనా చర్యలు చేపట్టడం లేదు. కొన్ని పాఠశాలలకు నోటిసులు ఇస్తూ చేతులు దులుపుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా వందలు ప్రైవేట్ పాఠశాలలు..ఉన్నాయి. కార్పొరేట్ , ప్రైవేట్ విద్యా సంస్థలల్లో లక్షల్లో వరకు విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు.కార్పొరేట్ విద్యా సంస్థల దోపిడీకి అధికారులు ముందు అడ్డుకట్ట వేయాలని విద్యాసంఘాలు కోరుతున్నాయి. కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారం చేస్తూ జేబులు నింపు కుంటున్నారని సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధన విరుద్ధంగా ఫీజులు వసూలు చేస్తూ ఫీజు నియంత్రణ చట్టాన్ని తుంగలో తొక్కేశారు. ఈ విద్యాసంస్థల్లో కనీస సౌకర్యాలు కూడా లేవని అలాగే మౌలిక సదుపాయాలు అమలులో లేవని విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు అక్రమ కార్పొరేట్ విద్యాసంస్థలు చేస్తున్న తప్పుడు పద్ధతిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలతో పాటు తల్లిదండ్రులు కూడా కోరుతున్నారు.

## అమర్నాథ్ యాత్రకు మూడంచెల భద్రతా వ్యవస్థ

### ఈసారి అమర్నాథ్ యాత్ర 38 రోజులు




అమర్నాథ్ యాత్రకు వెళ్లేందుకు భక్తులు ఎంతో ఆసక్తి చూపిస్తారు. ఎప్పటిలానే ఈ ఏడాది కూడా అమర్నాథ్ యాత్రకు సిద్ధమయ్యారు. కాగా, ఎన్నడూ లేని విధంగా అమర్నాథ్ యాత్ర వ్యవధిని తగ్గించారు.ఈసారి అమర్నాథ్ యాత్ర 38 రోజులు మాత్రమే సాగనుంది. జూలై 3న యాత్ర ప్రారంభం కానుంది. ఆగస్ట్ 9న ముగియనుంది. యాత్ర వ్యవధి తగ్గించడంతో పాటు భారీ స్థాయిలో అదనపు భద్రతను కల్పించనున్నారు. కేంద్ర సాయుధ పోలీసు దళాలకు చెందిన 581 కంపెనీలను అమర్నాథ్ యాత్రికుల భద్రత కోసం మోహరించనున్నారు. భద్రతకు సంబంధించి ఇంకా అనేక రకాల కీలక చర్యలు తీసుకున్నారు. జమ్మూకాశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అమర్నాథ్ యాత్రను దృష్టిలో పెట్టుకుని యాత్రికుల భద్రత కోసం కనీవిని ఎరుగని రీతిలో భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఏడాది అమర్నాథ్ యాత్ర జూలై 3 నుంచి ఆగస్ట్ 9 వరకు జరుగుతుంది.యాత్రా మార్గాలను సురక్షితం, క్లియర్ చేయడానికి రోడ్ ఓపెనింగ్ పార్టీలు, తక్షణ ప్రతిస్పందన కోసం క్విక్ యాక్షన్ టీమ్స్ , పేలుడు పదార్థాలను గుర్తించడానికి, వాటిని నిర్వీర్యం చేయడానికి బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్ లు, కె 9 యూనిట్లు (ప్రత్యేకంగా శిక్షణ పొందిన స్నిఫర్ డాగ్స్), వైమానిక నిఘా కోసం డ్రోన్లు ఏర్పాటు చేయనున్నారు. జమ్మూకాశ్మీర్ లోని అమర్ నాథ్ గుహకు వెళ్లే పహల్గాం, బాల్తాల్ మార్గాల్లో ఈ ఏర్పాట్లు ఉంటాయి. భక్తులకు మరో కీలక ప్రకటన చేసింది అమర్ నాథ్ జీ పుణ్యక్షేత్రం బోర్డు. 13 ఏళ్ల లోపు వారు, 70 ఏళ్లు పైబడిన వారిని ఈ యాత్రకు అనుమతించబోమని తేల్చి చెప్పింది. తప్పనిసరి మెడికల్ సర్టిఫికెట్ కలిగి ఉన్నప్పటికీ ఆ ఏజ్ గ్రూప్ వారిని అనుమతించేది లేదని స్పష్టం చేసింది. అంతేకాదు గర్భిణులను కూడా అనుమతించేది లేదంది. జూలై 3న మొదటి బ్యాచ్ యాత్రికులతో కూడిన బస్సులు శ్రీనగర్ నుంచి బయలుదేరతాయి.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

## భువనగిరి కోటపై రోప్‌వే



భువనగిరి కోట వద్ద అతిపెద్ద రోప్ వే!
తెలంగాణలో తొలిసారి ఏర్పాటు

తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా అతిపెద్ద రోప్?వేను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు పర్యాటకశాఖ పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నది. పర్యాటకులకు సరికొత్త అనుభూతిని పంచేందుకు భువనగిరి కోటపై రోప్?వేను ఏర్పాటు చేస్తున్నది. ఇప్పటికే పనులు ప్రారంభం కాగా.. సోమవారం సివిల్ వర్క్స కు సంబంధించిన టెండర్లు పిలవనున్నారు. దాదాపు కిలో మీటర్ దూరం రోప్?వే నిర్మిస్తున్నారు. ఇది తెలంగాణలోనే ఫస్ట్ రోప్ వే కాగా.. తెలుగు రాష్ట్రాల్లో ఇదే అతిపెద్దది కావడం విశేషం. దీని కోసం స్వదేశీ దర్శన్ 2.0 పథకంలో భాగంగా కేంద్రం నుంచి రూ.84 కోట్లు మంజూరయ్యాయి. మొత్తం నాలుగు విడతల్లో నిధులు మంజూరు చేయనుండగా.. తొలి విడతలో రూ.56 కోట్లు రిలీజ్ చేసింది. 24 నెలల్లో పనులు పూర్తి చేయాలని కేంద్రం గడువు విధించగా.. ఏడాదిలోనే అందుబాటులోకి తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తున్నది. అయితే, ఖమ్మం నగరంలో కూడా ఖమ్మం ఖిల్లా వద్ద 300 మీటర్ల రోప్‌వే ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన పనులు కొనసాగుతున్నాయి. జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం రోప్ వేల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టిసారించింది.మార్కెట్ వాల్యూ ప్రకారం ఎకరానికి రూ.98 లక్షలు చెల్లించారు. కోటపై మూడు ఎకరాల విస్తీర్ణంలో రెస్టారెంట్, కన్వెన్షన్ హాలు, రెస్టారెంట్, విశాలమైన పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నారు. మ్నొత్తం రూ.15.20 కోట్ల వ్యయంతో రోప్ వే నిర్మించనుండగా.. 30 మీటర్ల వెడల్పుతో యాక్సెస్ రోడ్డు, పార్కింగ్ నిర్మించనున్నారు. వీటికి రూ.10.73 కోట్లు ఖర్చు చేయనున్నారు. మరో రూ.10.37 కోట్లతో కోట ప్రవేశద్వారం.రాష్ట్రంలో అద్భుత టూరిస్టు ప్లేస్‌గా భువనగిరి కోట నిలవనుంది.

# గ్రామీణ క్రీడలకు ప్రభుత్వం ప్రోత్సహం అందించాలి



**-బిబిస్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ అజీమ్...**
**-బిబిబిముగిసిన సిపిఎల్ 3.. విజేతలకు బహుమతులు...**


**చందుర్తి జూన్ 05 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
చందుర్తి గ్రామీణ క్రీడలకు, క్రీడాకారులకు ప్రభుత్వం ప్రోత్సాహం అందించాలని చందుర్తి స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ మహమ్మద్ అజీమ్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో మూడు రోజులుగా జరుగుతున్న సి పి ఎల్ సీజన్ త్రీ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అజీమ్ హాజరై గెలుపొందిన జట్లకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...యువకులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, ప్రతీఒక్కరు క్రీడల్లో పాల్గొనాలన్నారు,,తద్వారా శారీరకంగా దృఢంగా ఉండటానికి క్రీడలు దోహదపడుతుందన్నారు.. గత కొన్ని ఏళ్లుగా గ్రామీణ ప్రాంతాలలో క్రీడా స్టేడియాలు ఏర్పాటు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైతున్నాయని అన్నారు.. అనంతరం బహుమతుల దాత మ్రి రమేష్, నిర్వాహకులు గుగ్గిళ్ళ సాగర్ ను ఆయన అభినందించారు.. ఈ కార్యక్రమంలో... నిర్వాహకులు, క్రీడాకారులు, పాల్గొన్నారు..

# వేములవాడ బిజెపి పట్టణ కార్యదర్శిగా బచ్చు వంశీకృష్ణ నియామకం




**వేములవాడ జూన్ 05 (మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
భారతీయ జనతా పార్టీ వేములవాడ పట్టణ కార్యదర్శిగా బచ్చు వంశీకృష్ణ కు నియామక పత్రాన్ని అందజేసిన పట్టణ అధ్యక్షులు డా. రాపెల్లి శ్రీధర్.. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ పార్టీలో జాయిన్ అయినప్పటి నుంచి ఉత్సాహంగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న బచ్చు వంశీకృష్ణకు గురువారం బిజెపి పట్టణ కార్యదర్శి గా నియమించడం జరిగిందని తెలియజేశారు. నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా బచ్చు వంశీకృష్ణ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు కార్యదర్శిగా అవకాశం కల్పించినందుకు పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ కు జిల్లా అధ్యక్షులు రెడ్డబొయిన గోపి కు రాజన్న సిరిసిల్ల కాషాయ దళపతి ప్రతాప రామకృష్ణ కు పార్టీ సీనియర్ నాయకులు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. బిజెపి పార్టీ బరోపేతానికి అంకిత భావంతో సాయ శక్తుల కృషి చేస్తానని తెలియజేశారు.

# సింగరేణి సివిల్ హెచ్ ఓ డి ఏఐటియుసిఆధ్వర్యంలోసన్మానం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 5 (మన వార్తా ప్రతినిధి )**
సింగరేణి సివిల్ డిపార్ట్మెంట్ హెచ్వోడీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన శ్రీ డి వెంకటేశ్వర్లు సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్-ఏ ఐ టీ యూ సి ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ వర్కర్స్ మరియు యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించారు. గురువారం నాడు కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో సివిల్ హెచ్ ఓ డి శ్రీ డి వెంకటేశ్వరులు తన ఛాంబర్ లో శాలువా క, ఫ్లవర్ బొకే ను ఇచ్చినారు. సింగరేణిలో అత్యంత ముఖ్యమైన సివిల్ విభాగానికి ప్రధాన అధికారిగా బాధ్యతలు చేపట్టినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి కొత్తగూడెం రీజయన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య,ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కిష్టాఫర్ లు మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు తమ వంతుగా కృషి చేయాలని కోరారు. వేతనాలు ఇతర సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం చంద్రశేఖర్,సిహెచ్ శ్రీను,కే నరసింహ,లక్ష్మి,జ్యోతి, వినోద,కిరణ్,కళావతి, శేఖర్,నిర్మల,విజయశ్రీ, విజయలక్ష్మి,బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

# లవకుశ యక్షగానం' నాటక ప్రదర్శన



**మల్యాల, జూన్ 05(మన వార్త ప్రతినిధి)**
మల్యాల అంగడి బజార్ వద్ద శ్రీ భక్త మార్కండేయ నాటక కళామండలి వారిచే "లవకుశ యక్షగానం" అనే నాటకం బుధవారం నుంచి ప్రారంభమైంది. రెండు రోజులపాటు జరిగే ఈ నాటకంలో కళాకారులు తమ పాత్రకు తగ్గ వేషధారణతో సన్నివేశాలను కళ్ళకు కట్టినట్టుగా ప్రదర్శిస్తుండడంతో చూపరులను ఆకట్టుకుంటుంది. నాటకం వీక్షించేందుకు భక్తులు భారీగా తరలి వచ్చారు. ఈ కార్యక్రమానికి గురువుగా- రాగుల రవీందర్, సేవకుడు - భోగ పురుషోత్తం, రాముడు -పన్నాటి సంతోష్,, సీత- బొద్దుల మహేందర్, లక్ష్మణుడు- గుమ్మడి మల్లేశం, భరతుడు -దాసరి గంగారం, శత్రజ్ఞుడు -గుర్రం లక్ష్మీనారాయణ, ఆంజనేయుడు -బండారి అశోక్, లవడు- కుసుమ గణేష్, కుషుడు- బాలె శ్రీనివాస్, లచ్చి -వేముల సంతోష్, వాల్మీకి -రాగుల సురేష్, భద్రుడు -మల్యాల సతీష్, వశిష్ఠుడు- గుండేటి మోహన్, ముని బాలుడు -బేతి రామాంజనేయులు, ముని కన్యలు- వడ్లకొండ మల్లేశం, బాసోజీ గణేష్, పెంట మల్లేశం, పెద్ద ఎంకయ్య- మెరుగు లక్ష్మీనారాయణ తదితరులు ఈ నాటకంలో ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు.

# వాహనాలు విస్తృతంగా తనిఖీలు ి



**గజ్వేల్ జూన్ 05( మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ రైల్వే బ్రిడ్జి, వద్ద సిద్దిపేట్ పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ఆదేశానుసారం మేరకు గజ్వేల్ సీఐ మురళీ ఆధ్వర్యంలో గజ్వేల్ ఎస్ఐ జగదీశ్వర్ ట్రాఫిక్ , పోలీసుల సిబ్బందితో కలిసి విస్తృతంగా వాహనాలు తనిఖీలు చేస్తూ డ్రైవింగ్ లైసెన్, ఇన్సూరెన్స్, ఆర్సి, హెల్మెట్ చెకింగ్ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు వాహనదారులలో ప్రజలలో మార్పు వచ్చినప్పుడు మాత్రమే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. రోజురోజుకు వాహనాల రద్దీ పెరుగుతుందని దాన్ని దృష్టిలో ఉంచుకొని సేఫ్టీ సెక్యూరిటీగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్ పై ప్రతిరోజు నిర్వహిస్తామని తెలిపారు ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం కులగణన షెడ్యూల్ ను తక్షణమే ప్రకటించి బీసీ రిజర్వేషన్ల బిల్లులను,శాస్త్రీయంగా



**పొలాస నరేందర్ అధ్యక్షులు, బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా,**
**వేములవాడ , జూన్ 05 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
తెలంగాణ రాష్ట్రంతో పాటుగా, దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో బీసీ చైతన్యం వెల్లివిరుస్తుడడం, దేశమంతా బీసీ వర్గాలు , సామాజికవేత్తలు,ఉద్యమకారులు కులగణన చేయాలని నిప్పుల కుంపట్లయి బగ్గుమంటూ అనేక రాష్ట్రాలు అసెంబ్లీలో తీర్మానాలు చేసి కేంద్రానికి పంపించడం జరిగిందని,బీసీ కులగణన జరిగితే బీసీ జనాభ దామాష ప్రాతిపదికన స్థానిక సంస్థలలో,చట్ట సభల్లో రిజర్వేషన్లు పొంది బీసీలకు సంపూర్ణ న్యాయం జరిగినట్లు అవుతుందని,బీసీలకు నిజమైన స్వాతంత్ర్యం లభించినట్లు అవుతుందని,స్వాతంత్ర్య ఫలాలు, రాజ్యాంగ ఫలాలు సిద్దించినట్లు అగునని బీసీ సామాజిక వర్గాల సుదీర్ఘకాలం చేసిన పోరాటాల మేరకు ఎప్రిల్ 30 న జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు. బ్రిటీష్ వారి పాలనలో మన దేశంలో కులగణన జరిగిందని,మనకు స్వాతంత్ర్యం సిద్ధించిన నాటి నుండి నేటి వరకు బీసీ కులగణన జరుగక పోవడం విచారకరమని,ఒకవేళ మన దేశంలో కులగణన జరిగి ఉంటే,దేశంలో ఏ సామాజిక వర్గం వారు ఎంత మంది ఉన్నారన్న విషయం తెలుస్తుండేదని,వాటికి సంబంధించిన లెక్కలు ఉండేవని వాటి ఆధారంగా బీసీలకు రాజకీయంగా,ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా, ఉపాధి పరంగా, ఉద్యోగ పరంగా ప్రభుత్వాల ద్వార న్యాయం జరిగేదని నరేందర్ అన్నారు. దేశవ్యాప్తంగా జనగణనతో పాటుగా కులగణన చేపట్టుటకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని సుమారు ఒక మాసం గడుస్తున్నప్పటికి నేటికీ కులగణనకు సంబంధించిన షెడ్యూల్ ప్రకటించక పోవడంతో బీసీ వర్గాలు నిరాశ, నిస్పృహకు గురి అవుచున్నారని,తక్షణమే కులగణన షెడ్యూల్ ప్రకటించాలని,కేంద్రంలో పెండింగ్లో ఉన్న బీసీ రిజర్వేషన్ బిల్లులను ఆమోదించాలని,చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని,కేంద్ర మంత్రి వర్గంలో బీసీ సంక్షేమము కొరకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని పొలాస నరేందర్ కోరారు. ముఖ్యమంత్రి అధ్యక్షతన జరుగనున్న కేబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్ బిల్లుల ఆమోదంలో జరుగుతున్న జాప్యంపై చర్చించి తగిన నిర్ణయాలు గైకోణాలని రాష్ట్ర ప్రభుత్వంను పొలాస నరేందర్ కోరారు.

# రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ..



**వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట లోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన రెవెన్యూ భూ సదస్సుల కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్,**
**వేములవాడ , జూన్ 05 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని, భూ సమస్యలు ఉన్న ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు. గురువారం కలెక్టర్ వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట రైతు వేదికలో ఏర్పాటుచేసిన రెవెన్యూ భూ సదస్సుల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, భూ హక్కుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం వినియోగించుకొని జూన్ 3 నుంచి జూన్ 20 వరకు ప్రతి మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, వీటి ద్వారా ప్రజల వద్దకు వెళ్లి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ సదస్సులో హెల్ప్‌డెస్క్, రిజిస్టర్లను, రైతుల భూసమస్యల దరఖాస్తులను పరిశీలించారు. ప్రజలకు, అధికారులకు కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు. రెవెన్యూ అధికారులు ప్రజల దరఖాస్తులను స్వీకరించి, వెంటనే రసీదులు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. సకాలంలో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు..మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ నెంబర్ భూమికి సంబంధించిన అన్ని వివరాలతో అందించడం జరుగుతుందని అన్నారు. సాదా బైనమా దరఖాస్తులకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రస్తుతం భూమి ఎవరి కబ్జాలో ఉంటే పంచనామా నిర్వహించి స్థానికంగా విచారణ చేసి వారికి పట్టాలు అందించేందుకు చర్యలు చేపట్టి భూ సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. భూముల మ్యూటేషన్ సమయంలో కుటుంబ సభ్యులందరికీ తప్పనిసరిగా నోటీసులు జారీ చేయాలని, 30 రోజుల లోపు ఈ ప్రక్రియ పూర్తి చేసేలా చట్టంలో మార్పులు తీసుకొని వచ్చామని అన్నారు. భూ యాజమాన్య వివాదాలను గతంలో సివిల్ కోర్టులో మాత్రమే పరిష్కారం ఉండేదని, ప్రభుత్వం తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు రెవెన్యూ కోర్టులను మళ్లీ ప్రవేశ పెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అబుబాకర్ , సంబంధిత అధికారులు, రైతులు ,తదితరులు పాల్గొన్నారు.

# మూడు నెలలలోగా ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయాలి, ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి..



**నిర్మాణాలకు ఇసుక ఉచితం, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,**
**అర్హత గల వారికే ఇండ్లు మంజూరు చేసిన కలెక్టర్ కు లబ్ధిదారుల కృతజ్ఞతలు,**
**వేములవాడ , జూన్ 05 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు,మూడు నెలల్లోగా నిర్మాణాలు పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. గురువారం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పొందిన సిరిసిల్ల నియోజకవర్గంలోని ఆయా మండలాల లబ్ధిదారులు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపేందుకు విచ్చేయగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ వీరితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. పేదలు సొంత ఇంటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తుందని వివరించారు. మంజూరు పత్రాలు పొందిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ఇసుకను ఉచితంగా ఇస్తుందని వెల్లడించారు. సిమెంట్, స్టీల్ ధరలు తగ్గించేలా ఏర్పాట్లు చేస్తుందని వివరించారు. నిర్మాణానికి డబ్బులు లేని మహిళా సంఘాల సభ్యులకు గ్రామాల్లో మహిళా సంఘాల ద్వారా పట్టణాల్లో మెప్మా ద్వారా రూ. లక్ష రుణం అందిస్తామని, అందిస్తామని తెలిపారు. త్వరితగతిన ఇండ్లు మొదలు పెట్టాలని సూచించారు. బేస్మెంట్, ఇతర దశలు పూర్తి కాగానే గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శి, మున్సిపాలిటీల్లో వార్డ్ ఆఫీసర్ల తో ఫోటో తీయించి, అప్లోడ్ చేయించాలని పేర్కొన్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం నుంచి డబ్బులు లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు. దీనికి ఎవరి పైరవీ అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. తమకు ఇండ్లు మంజూరు చేయించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు ఆయా గ్రామాల లబ్ధిదారులు కృత్షతలు తెలిపారు. కార్యక్రమంలో పీడీ హౌసింగ్ శంకర్, వివిధ మండలాల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# లిసీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఉన్నందున ట్రాఫిక్ డైవర్షన్ చేయడం జరుగుతుంది లి




**-గజ్వేల్ ఏసిపి నరసింహులు-**
**గజ్వేల్ జున్ 05 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
యాదాద్రి భువనగిరి జిల్లా, తుర్కపల్లి మండలం, తిరుమలపూర్ గ్రామంలో ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన ఉన్నందున ట్రాఫిక్ డైవర్షన్ చేయడం జరుగుతుంది ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్ప్రజ్ఞాపూర్ నుండి జగదేవపూర్ మీదుగా భువనగిరి వెళ్లే (హెవీ వెహికల్స్ ) లారీలు, కంటైనర్లు, డీసీఎంల వాహనదారులు ప్రజ్ఞాపూర్/ జగదేవపూర్ ఔటర్ రింగ్ రోడ్ రాజీవ్ రహదారి గౌరారం, ములుగు, నుండి ?? శామీర్ పేట ఔటర్ రింగ్ రోడ్డు మీదుగా భువనగిరి వెళ్లాలి. ట్రాఫిక్ డైవర్షన్ శుక్రవారం సమయం మధ్యాహ్నం 1:00 నుండి రాత్రి 8 గంటల వరకు హెవీ వెహికల్స్ వాహనదారులు పోలీసుల సలహాలు సూచనలు పాటించి ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్ నుండి వెళ్లాలని గజ్వేల్ ఏసిపి నరసింహులు ఒకప్రకటనలో తెలిపారు.

## మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు ప్రాతినిధ్యం కల్పించాలి



**-డాక్టర్ కవ్వంపల్లి నేతృత్వంలో కాంగ్రెస్ పెద్దలను కలిసిన ఎమ్మెల్యేలు..**

**-మల్లికార్జున ఖర్గే,కేసీ వేణుగోపాల్ లకు వినతిపత్రాలు అందజేత..**

**శంకరపట్నం:జూన్05(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** త్వరలో జరగబోయే తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు చోటు కల్పించాలని మాదిగ సమాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నేతృత్వంలో ఎమ్మెల్యేలు మందుల సామెల్ (తుంగతుర్తి),అడ్లూరి లక్ష్మణ్ కుమార్(ధర్మపురి),తోట లక్ష్మీకాంతరావు(జుక్కల్ ), కాలె యాదయ్య(చేవెళ్ల) ఢిల్లీ లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,పార్టీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ను విడివిడిగా కలిసి వినతిపత్రాలు సమర్పించారు.రాష్ట్ర మంత్రివర్గంలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఆరు స్థానాల్లో భర్తీ చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కసరత్తు చేపట్టారని,ఈ మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు అవకాశం కల్పించాలని కోరారు.జనాభా నిష్పత్తి ప్రకారమే కాకుండా సామాజిక సమీకరణలను దృష్టిలో పెట్టుకొని మాదిగలకు మంత్రివర్గంలో స్థానం కల్పించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యేలు పేర్కొన్నారు.2011 జనాభా లెక్కల ప్రకారం మాదిగలు 33 లక్షల మంది ఉన్నారని, తాజా లెక్కల ప్రకారం ఆ సంఖ్య రెట్టింపైన విషయాన్ని వారు గుర్తు చేశారు.ఈ లెక్కన మాదిగలకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని కోరారు. మంత్రివర్గ విస్తరణలో తమకు న్యాయం జరుగుతుందని మాదిగలు ఆశలు పెట్టుకున్నారని,వారి ఆశలు,ఆకాంక్షలకు అనుగుణంగా మంత్రివర్గంలో మాదిగలకు అవకాశం కల్పించేలా చూడాలని వారు కోరారు.మాకు మంత్రివర్గంలో స్థానం కల్పిస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి లాభం చేకూరుతుందని,30 సంవత్సరాలుగా నానుతూ వచ్చిన ఎస్సీ వర్గీకరణ సమస్యపై సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గ ఉప సంఘంతో పాటు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అఖ్తర్ అధ్వర్యంలో ఏకసభ్య కమిషన్ ఏర్పాటుచేసి వేగంగా న్యాయంచేశారని,అలాగే మంత్రివర్గ విస్తరణలోనూ మాదిగలకు న్యాయం చేయాలని కోరారు.

## భూభారత్ రెవెన్యూ సదస్సు నిర్వహించిన రెవెన్యూ అధికారులు



**చిన్న శంకరంపేటజూన్ 5 (మన వార్త ప్రతినిధి నరేందర్)** చిన్న శంకరంపేట మండలం మిర్జాపల్లి గ్రామంలో ప్రభుత్వం అతి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సు స్థానిక తహసిల్దార్ మన్నన్ ఆధ్వర్యంలో నిర్వహించారు, గ్రామంలో భూ సమస్యలున్న ప్రజలు సుమారు 60 మంది వరకు దరఖాస్తు చేసుకున్నారు, అనంతరం తహసిల్దార్ మన్నన్ మాట్లాడుతూ ఈనెల మూడో తేదీ నుండి 20వ తేదీ వరకు మండలంలోని రెవెన్యూ గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, వ్యవసాయ భూములకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు, దరఖాస్తులు అన్నింటిని పరిశీలించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయి వారి ఆదేశాల మేరకు సమస్యను పరిష్కరిస్తామని ఆయన సూచించారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ప్రభుదాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సిజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి



**-హనుమకొండ డిఎంహెచ్ఓ అప్పయ్య...**

**హసన్ పర్తి జూన్ 05(మనవార్త ప్రతినిధి):** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హనుమకొండ డిఎంహెచ్ఓ అప్పయ్య అన్నారు.గురువారం హసన్ పర్తి మండల కేంద్రంలో హరిజనవాడ పాఠశాలలో టీబీ ప్రోగ్రాం ఆఫీసర్ డా.హిమబిందు ఆధ్వర్యంలో టిబి,హెచ్ఐవి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ డిఎంహెచ్ఓ అప్పయ్య ముఖ్య అతిథిగా హాజరైనారు.ఈ కార్యక్రమంలో 24మందికి తెమడ పరీక్షలు, 27మందికి హెచ్ఐ టెస్టు చేయడం జరిగినది. ఇందులో ఇద్దరికి ఎక్స్-రే కూడా తీయడం జరిగిందని డా. హిమబిందు తెలిపారు. టెస్ట్ రిపోర్ట్ రావలసి ఉందని అన్నారు.టీబీ ముక్తూభారత్ అభియాన్ గురించి ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యం మందిరూ 2కి టిబి ల్యాబ్ రిపోర్టర్ అచ్యుత రావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో టీబీ ప్రోగ్రాం ఆఫీసర్ డా.హిమబిందు, ఏఎన్ఎం సులోచన,విజయనిర్మల, హెల్త్ అసిస్టెంట్ సంతోష్ మోసిన్, టిబి ల్యాబ్ రిపోర్టర్ అచ్యుతరావు ఇంద్రారెడ్డి ఆశాలు పాల్గొన్నారు.

## రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి-తహసిల్దార్ శ్రీనివాస్



**తూప్రాన్ జూన్ 5 (మన వార్త ప్రతినిధి.పి. ఆంజనేయులు గౌడ్)** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తూప్రాన్ తహసిల్దార్ టేక్మాల్ శ్రీనివాస్ పేర్కొన్నారు. తూప్రాన్ మండలంలో జూన్ 3 నుండి రెవిన్యూ సదస్సులు కొనసాగుతున్నాయన్నారు. ఇప్పటివరకు మల్కాపూర్, కోనాయిపల్లి పిబి, గుండ్రెడ్డిపల్లి, దాతర్ పల్లి, వట్టూర్, పడాలపల్లి గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల ద్వారా 249 దరఖాస్తులు రైతుల నుండి వచ్చినట్లు ఆయన తెలిపారు. భూములకు సంబంధించిన సమస్యలను రైతులు నేరుగా రెవెన్యూ సదస్సులకు చేరుకొని వ్రాతపూర్వక దరఖాస్తు చేసుకోవాలన్నారు. మండలంలోని దాతర్ పల్లి లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో తహసిల్దార్ శ్రీనివాస్ పాల్గొని రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్ రావు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్



**చేగుంట జూన్ 5 (మన వార్త ప్రతినిధి నరేందర్)** చేగుంటమండలం పులిమామిడి గ్రామానికి చెందిన పంతుల మల్లయ్య మరణించిన విషయం తెలుసుకున్న సంద్రుగు శ్రీకాంత్ దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు 50 కేజీల బియ్యం, ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో తీయేటి రాధాకృష్ణ,కురుమ లడ్డు,సతీష్,నాగరాజు,ఎల్లం,స్వామి,బండ్ల వేణు,రమేష్,శివులు,సాయికుమార్ ప్రవీణ్,శ్రీమాన్ తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా శ్రీ మడేలేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట



**శంకరపట్నం:జూన్05(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామంలో రజకుల కులదైవం శ్రీ మడేలేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.పూజారులు శ్రీమాన్ కలకుంట్ల మధుసూదనాచార్యులు, యజ్ఞచార్యులు శ్రీ కలకుంట్ల మురళీకృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్టాపన వైభవోపేతంగా జరిగింది.ఈ సందర్భంగా గ్రామంలోని రజక సంఘం నాయకులు,వివిధ కుల సంఘాల పెద్దలు,మండల రజక సంఘం నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం మానకొండూర్ నియోజవర్గ ఇన్చార్జి నాంపెల్లి శంకరయ్య రజక,రజక సంఘం మండల అధ్యక్షుడు తాడిచెర్ల తిరుపతి రజక,మండల ప్రధాన కార్యదర్శి రాసమల్ల శ్రీనివాస్,కల్లేపెల్లి కిరణ్,గ్రామ రజక సంఘం నాయకులు బండి మల్లయ్య,రాచర్ల అనిల్,సంపత్,వెంకటేష్,హిందూ ధర్మ పరిరక్షణ సేవ సమితి సోషల్ మీడియా కన్వీనర్ పంజాల అనిల్ గౌడ్,వివిధ గ్రామాల రజక సంఘం నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదినం సందర్భంగా

## స్తంభంపల్లిసాయిబాబాఆలయంలో ప్రత్యేక పూజలు



**బోయిన్పల్లి జూన్ 05 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**బోయినిపల్లి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదినం సందర్భంగా స్తంభంపల్లి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మ్యాన కరుణాకర్, వెంకట రమణారెడ్డి ఆలయ గురూజీ శ్రీ శ్రీ శ్రీ దేవదాసు స్వామి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## బాదిత కుటుంబానికి న్యాయం చేయాలని బంధువుల రాస్తారోకో



**చిన్న శంకరంపేటజూన్ 5(మన వార్త ప్రతినిధి నరేందర్)** రోడ్డు ప్రమాదము లో మృతి చెందిన బా దిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మృతుని బంధువులు గురువారం చిన్న శంకరంపేటలో పోలీస్ స్టేషన్ ముందు చేగుంట మెదక్ ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు, మండల పరిధిలోని రుద్రారం గ్రామానికి చెందిన చాకలి యాదగిరి (42) చిన్న శంకరంపేట మండలం సూరారం గ్రామ శివారులోని శ్రీ నిత్య ఫీడ్ పరిశ్రమలో డీసీఎం వాహనంపై పని చేస్తున్నాడు, ఇట్టి డీసీఎం షాద్ నగర్ కు వెళు తుండగా హైదరాబాద్ నగర శివారులోని అబ్దుల్లాపూర్ కు వెళ్ళగానే నిలబడి ఉన్న ట్రక్కుకు బలంగా డీసీఎం వాహనం ఢీ కొట్టింది, దీంతో యాదగిరి అక్కడికక్కడే మృతి చెందాడు విషయాన్ని తెలుసుకున్న కుటుంబ సభ్యులు బంధువులు పరిశ్రమ వద్దకు వెళ్లి ఆందోళనకు దిగారు, ఆందోళన కారులను పోలీసులు సమదయించారు దీంతో వారు చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకొని చేరుకొని పోలీస్ స్టేషన్ ముందు చేగుంట మెదక్ ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు, బా దిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు, ఎస్ఐ నారాయణ ఆందోళన కారులను సముదాయించి రాస్తా రోకోను విరమింపజేశారు మృతునికి భార్య మంజుల ఇద్దరు కుమారులు, ఓ కూతురు ఉన్నారు.

## అధికారులు సమన్వయంతో ప్రజలకు సేవలందించాలి



**-వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు...**

**-గ్రామ పంచాయతీ భవనాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే..**

**హసన్ పర్తి జూన్ 05(మనవార్త ప్రతినిధి):**అధికారులు సమన్వయంతో ప్రజలకు ప్రజా పాలన సేవలందించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.గురువారం హసన్ పర్తి మండలంలోని సిద్ధాపూర్, మల్లారెడ్డి పల్లి, సీతానాగారం గ్రామాలలో గ్రామ పంచాయతీ భవనాలకు శంకుస్థాపన చేశారు.అనంతరం పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కను నాటి పర్యావరణాన్ని రక్షించాలని గ్రామస్తులతో కలిసి ఎమ్మెల్యే ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం జోడెడ్ల మాదిరి సాగుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఆరోగ్య శ్రీ కార్డులు అందిచామని గత 10 సం.లో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదనీ మళ్ళీ ఇందిరమ్మ ప్రభుత్వంలో వచ్చాకే అర్హులైన వారికి రేషన్ కార్డులను అందించమన్నారు మన వర్ధన్నపేట నియోజవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం కేటాయించగా సుమారు ఇప్పటికే 1500కు పైగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు కేటాయించడం జరిగిందన్నారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రైతు రుణమాఫీ చేసిన గొప్ప ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం మరియు రైతులకు ఆత్మీయ భరోసా మహిళలకు పెద్ద పీట వేస్తూ కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని సంకల్పంతో ముందుకు వెళ్తున్న తరుణంలో ప్రతిపక్షాలు చేసే కుట్రలను తరిమికొట్టాలని కార్యకర్తలకు చూచించారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మార్కెట్ వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి,ఎంపీడీఓ కరుణాకర్ రెడ్డి, ఇ జి ఎస్ ఏపీవో విజయలక్ష్మి, మండల మహిళా అధ్యక్షురాలు జోరిక పూల,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రామంచ దయాకర్,కాంగ్రెస్ నాయకులు ఎల్ఐసి వెంకన్న, చిరంజీవి, మంద రాజు, జట్టి యుగేందర్,తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య ఖర్చులకు ఆర్థిక సహాయం



**వెంకటాపురం జూన్ 5 మనవార్త**

గత కొంత కాలంగా ములుగు జిల్లా వెంకటాపురం మండలం వీరబాద్రరం గ్రామంలో ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వంకాయల పెద్ద సమ్మక్క,గుద్దేటి లక్ష్మి కు పెరాల్సిస్ తో బాధపడుతున్నా కుటుంబాలకు ఆర్థికంగా సహాయం చేయాలని విషయం తెలుసుకొన్నా గ్రామంలోనీ జాతీయ బిసి సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపా అధ్యక్షులు మంచర్ల నాగేశ్వరరావు,బట్ట నాగేందర్ తమ వంతు సాయం వంకాయల పెద్ద సమ్మక్క కుటుంబ సభ్యులకు 3000 రూపాయలు 25 కేజీల రైస్ బ్యాగ్,గుద్దేటి లక్ష్మి కుటుంబ సభ్యులకు 3000 రూపాయలు 25 రైస్ బ్యాగ్ అందజేసి నీరుపేద కుటుంబాలకు ఆర్థికంగా అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యూత్ సభ్యులు సోలం సుధాకర్,కొక్కురి రాజు, మంచర్ల నాగరాజు,బట్ట వెంకటేశ్వర్లు,సోలం సతీష్, బంద రాములు, పొనగంటి కృష్ణారావు,కుంట రఘుబాబు, పొనగంటి ప్రసాద్, బట్ట మోహన్ రావు, గుండారపు కృష్ణ, మంచర్ల సాంబం, కుంట సంపత్,ఎక్కిపోయిన సాయికిరణ్, దర్రాజు కృష్ణమూర్తి, బట్ట పురుషోత్తం, కుంట రఘుబాబు. పోడెం సురేష్. వంకాయల రమేష్. లంజపల్లి నర్సయ్య. బంద శ్రీకాంత్. గుద్దేటి లాల్ సాయం. మాటూరి నర్సింహారావ. మునిగల సోమరాజు. మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని అభినందించారు.

# యాదాద్రి జిల్లాలో సీఎం పర్యటన సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి



**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 05 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఈ నెల 6వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడానికి విచ్చేస్తున్న సందర్భంగా అన్ని ఏర్పాటు పూర్తి చేయడం జరిగిందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. గురువారం రోజు తుర్కపల్లి మండలంలోని తిరుమలా పురం లో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జిల్లా స్థాయి అధికారులతో సమీక్షించారు. పోలీస్ , రెవెన్యూ శాఖ , జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ , ఇ ఇ అర్ అండ్ బి , ఎస్సీ ఇరిగేషన్ , ట్రాన్స్ పోర్ట్ , ఎలక్ట్రిసిటీ , ఫైర్ , పంచాయితీ , ఈ ఈ పంచాయతీ రాజ్ , వైద్య శాఖ , మిషన్ భగీరథ , ట్రాన్స్ కో , హార్టికల్చర్ డిపిఆర్ఓ , సివిల్ సప్లై , ట్రాఫిక్ తదితర శాఖల ఏర్పాట్ల పనులను పరిశీలించారు. ఇంకా మిగిలి ఉన్న చిన్న చిన్న పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు. డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ అక్షాంశ్ యాదవ్ మాట్లడుతూ పోలీస్ యంత్రంగం హెలిపాడ్ , బారికేడింగ్ వంటి చిన్న చిన్న పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి , భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి , డిఆర్డిఏ నాగిరెడ్డి , పోలీస్ అధికారులు , సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి



**– మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి..**

**జమ్మికుంట, జూన్ 05( మన వార్త ప్రతినిధి):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం వనమాహెూత్సవంలో భాగంగా మున్సిపల్ అధికారులు,కార్మికులు పాత మున్సిపల్ కార్యాలయం నుండి గాంధీ చౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని అబాది జమ్మికుంటలో మొక్కలు నాటి, మెప్మా సంఘ సభ్యులకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి మాట్లాడుతూ ఒక మార్పు అభివృద్ధి వైపు అనే నినాదంతో ప్రతి ఒక్కరు ఒక్క మొక్కను నాటి, సంరక్షించి పర్యావరణాన్ని సంరక్షించాలన్నారు. మున్సిపల్ పరిధిలోని ప్రజలు, ప్రజా ప్రతినిధులు మొక్కలను రక్షిద్దామని సంకల్పించారు. ప్రతి సంఘ సభ్యురాలు మీ ఇంటి నుండే మొక్కలు నాటడం మొదలు పెట్టాలని, మీ ఇంటితో చుట్టూ పక్కల, పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటి, పర్యావరణాన్ని రక్షించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈలు నరేష్, వికాస్, టిపిబిఒ దీపిక, ఆర్ఐ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ వాణి, శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, సదానందం, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, వార్డు ఆఫీసర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు ఉస్మాన్ పాషా, కుమార్, రాజేందర్ , మెప్మా సి. ఎల్.అర్పిలు జ్యోతి,మంజుల, అర్పిలు, పరిశుద్య కార్మికులు, హరితహారం సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి కాపాడాలి



**–మొక్కలు నాటడం, పెంచడం జీవిత చర్యల్లో భాగం చేయాలి...**

**ములుగు జూన్ 5 మనవార్త**

భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణం అందించేందుకు మొక్కలు నాటి, వాటిని పెంచి కాపాడాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎన్. ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అటవి శాఖ ఆధ్వర్యంలో ములుగు మండల కేంద్రంలోని ఇంచర్ల ఏకో పార్క్ లో ఏర్పాటుచేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్ తో కలసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఒక్కరు చెట్లు నాటాలని అన్నారు. చెట్టు నీడతోపాటు ప్రకృతి సహజమైన ఆక్సిజన్ ను అందిస్తుందని, చెట్టు నీడ వెలకట్టలేనిదని చెట్లు ప్రగతికి మెట్లని ప్రతి ఒక్కరూ చెట్టు ను నాటి సమాజంలో మార్పు తీసుకురావాలని శుభ కార్యక్రమాల్లో కేకులను కట్ చేసి హంగామా సృష్టించే బదులు మొక్కలు నాడాలని అన్నారు. చెట్లను పెంచడం నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ లో వచ్చే తరం ఆక్సిజన్ పెట్టుకునే స్థాయికి వస్తుందని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్ ఓ శంకర్, డిప్యూటీ ఎఫ్ ఆర్ ఓ శోభన్, ఎఫ్ ఎస్ ఓ రవీందర్, మమత, ఎఫ్ బి ఓ లు శ్యామ్ సుందర్, శ్యామ్ ప్రసాద్, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీభవన్ లో వరంగల్ పార్లమెంట్ సమీక్ష సమావేశంలో పాల్గొన్న దొమ్మటి



**జూన్ 05బీ హన్మకొండ జిల్లాబీ పరకాల పట్టణం (మన వార్త ప్రతినిధి రమేష్)**

హైదరాబాదులో గాంధీభవన్లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజ్ వారితో పాటు సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి మరియు టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య, ఎంపీ, ఎమ్మెల్సీలు,ఎమ్మెల్యేలు,మేయర్, జిల్లా అధ్యక్షులు,వివిధ కార్పొరేషన్హూ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత...



**–అటవీ శాఖ రేంజర్ విద్యాసాగర్ వెల్లడి...**

**రామాయంపేట జూన్ 5 (మన వార్త ప్రతిని నరేందర్)**

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు శక్తివంతం లేకుండా కృషి చేయాలని రామాయంపేట అటవీశాఖ రేంజర్ విద్యాసాగర్ పిలుపునిచ్చారు... గురువారం నాడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రామాయంపేట మండలంలోని అక్కన్నపేట– తోనిగండ్ల గ్రామ శివారులో నూతనంగా నిర్మిస్తున్న పర్యాటక ఉద్యానవనములో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజర్ విద్యాసాగర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలని కోరారు.. పర్యావరణ పరిరక్షణ విషయంలో ప్రజలకు అవగాహన కల్పించడానికి స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సభ్యులు చేస్తున్న సేవా నిరతిని ఆయన కొని యాడారు... అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో పర్యావరణ పరిరక్షణ కోసం యువతి యువకులు, అన్ని వర్గాల ప్రజానికం మొక్కలు నాటాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని కోరారు. ప్రధాన కార్యదర్శి సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ మనమందరం పర్యావరణ పరిరక్షణ కోసం శక్తివంచ న లేకుండా కృషి చేసినప్పుడు దానికంటూ ఒక సార్థకత లభిస్తుందన్నారు. ప్రతి సంవత్సరం పర్యావరణ దినోత్సవాన్ని పండగ లాగ జరుపుకోవాలని సూచించారు. జిల్లా ఉపాధ్యక్షుడు %ళా%. లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ సమాజంలో బాధ్యత కలిగిన ప్రతి ఒక్కరు అడవుల రక్షణకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కోశాధికారి డి. జి. శ్రీనివాస శర్మ, కామారెడ్డి జిల్లా రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ జయపాల్ రెడ్డి, డిప్యూటీ ఫారెస్ట్ రేంజర్ గీత, అటవీ శాఖ సిబ్బంది ఆశ%శీ%, కృష్ణ, లక్ష్మణ్, రామ నీల, మహేష్, ప్రశాంత్, వివేకానంద విద్యాలయం కరస్పాండెంట్ రామ్ కుమార్ తో పాటు విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు. విద్యార్థులకు అవగాహన. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు అటవీశాఖ అధికారులు అవగాహన కల్పించారు. వారిని అక్కన్నపేట అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి ప్లాస్టిక్ నిర్మూలన, వన్యప్రాణుల సంరక్షణ, మొక్కలు నాటడం వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు.


# స్వర్ణగిరి శ్రీనివాసుడికి ఘనంగా తిరుప్పావడ సేవ



**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 05 / మన వార్త జిల్లా ప్రతినిధి**

కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణ గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకల ప్రాణికోటికి ఆహార కొరత లేకుండా ఉండడం స్వామివారికి జరిపే అన్న కూటోత్సవాన్నే తిరుప్పావడ అంటారు. ప్రతి గురువారం నైవేద్య సమయంలో తిరుప్పావడ జరుగుతుంది. ఆ సమయంలో సుమారు 450 కిలోల అన్న ప్రసాదాన్ని , లడ్డు , వడ తదితర పిండివంటలను శ్రీవారికి నైవేద్యం చేస్తారు. అనంతరం కర్పూర మంగళ హారతులను సమర్పించారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో , పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహెూత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవసేవను ఘనంగా నిర్వహించారు అనంతరం స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదిప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు చెరవాణి ద్వారా వారి సమాచారాన్ని తెలియపరిచారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రణవ్..



**జమ్మికుంట, జూన్ 05( మన వార్త ప్రతినిధి):**
నియోజకవర్గంలోని పలు మండలాల్లో వివాహాది శుభకార్యాలకు నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు.రాష్ట్ర ఫిషినరీ ప్రధాన కార్యదర్శి పింగళి రాకేశ్-సుమలత వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి,టౌన్ ప్రెసిడెంట్ సుంకరి రమేష్,ఇల్లందకుంట దేవాలయ మాజీ చైర్మన్ దేశిని కోటి,యూత్ కాంగ్రెస్ నాయకులు రవి,యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి నజ్జు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముద్దమల్ల రవి,అజయ్,ప్రణయ్,సాయి,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## బుడిగజంగాల కాలనీని సందర్శించిన ప్రణవ్



**జమ్మికుంట/ హుజూరాబాద్, జూన్ 05( మన వార్త ప్రతినిధి):**
హుజురాబాద్ పట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని,అధికారులతో మాట్లాడి సమగ్ర ప్రణాళిక,కార్యాచరణ రూపొందిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.గురువారం రోజున హుజురాబాద్ పట్టణ పరిధిలోని బుడిగ జంగాల కాలనీని ఆయన సందర్శించారు.కాలనీ సమస్యల పట్ల గతంలో కాలనీవాసులు వినతులు ఇవ్వగా ఒక్కొక్కటిగా వాటి పరిష్కారానికి చొరవ చూపిస్తున్న ప్రణవ్ కు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ ఏళ్ళుగా అభివృద్ధికి నోచుకోని కొన్ని ప్రాంతాలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్కటిగా పరిష్కారం చూపిస్తున్నమని,రానున్న వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య,కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు,మండల నాయకులు,హనుమాన్ దేవస్థాన చైర్మెన్,డైరెక్టర్లు,మహిళా నాయకురాల్లు,ఎస్సీ,ఎస్టీ,బీసీ,సెల్,సేవాదళ్,నాయకులు పాల్గొన్నారు.అనంతరం వరంగల్-కరీంనగర్ రహదరిలోని తుమ్మనపల్లి బ్రిడ్జి వద్ద జరిగిన ప్రమాద పరిస్థితిని పరిశీలించారు.ప్రమాదానికి గల కారణాలను స్థానిక సీఐ కరుణాకర్ ను అడిగి తెలుసుకున్నారు.రాజీవ్ రహదారిపై తరుచుగా ప్రమాదాలు జరుగుతుండడంతో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

## జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**జమ్మికుంట/హుజరాబాద్ జూన్ 05( మన వార్త ప్రతినిధి):**
జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి ఆపరేషన్ల రెండో విడత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. హుజరాబాద్ మండలంలోని సింగాపూర్, తుమ్మనపల్లి, కాట్రపల్లి, కందుల గ్రామాలలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో 800 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ పరీక్షల్లో 175 మందికి కంటి చికిత్స అవసరమని గుర్తించారు. వీరిలో కంటి శుక్లాలు, చిన్నచిన్న కురుపులు, గడ్డలు ఉన్న 170 మందిని ఎంపిక చేసి, వారిని శంకర కంటి ఆసుపత్రి, హైదరాబాద్‌కు తరలించారు. జయన్న ఫౌండేషన్ వ్యవసాయక అధ్యక్షుడు గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఏర్పాట్లు జరిగాయి. ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసి రోగులను హైదరాబాద్‌లోని ఆసుపత్రికి తరలించారు.ఈ కార్యక్రమాన్ని జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు గుడిపాటి సరిత వాహనం ముందు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి మాట్లాడుతూ, జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ ఆపరేషన్లు ఉచితంగా నిర్వహించడమే కాకుండా, రోగులకు భోజన సదుపాయం కూడా కల్పిస్తామని తెలియజేశారు.త్వరలోనే హుజరాబాద్ నియోజకవర్గంలోని గ్రామ గ్రామాన ఉచిత కంటి శిబిరాలు నిర్వహించి ప్రజలకు కంటిచూపు ప్రసాదించే కార్యక్రమాన్ని చేపడతామని జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు తెలిపారు. గ్రామ ప్రజలందరూ ఇలాంటి ఉచిత కంటి శిబిరాలను సద్వినియోగం చేసుకొని తమ చీకటి బతుకుల్లో వెలుగు నింపుకోవాలని జయపాల్ రెడ్డి పిలుపునిచ్చారు.కాగా, మొదటి వైద్య శిబిరంలో భాగంగా 3,000 మందికి పరీక్షలు నిర్వహించి, 500 మందికి పైగా ఆపరేషన్లు చేశామని, మిగతా వారికి కంటికి సంబంధించిన చుక్కల మందు పంపిణీ చేశామని జయపాల్ రెడ్డి వెల్లడించారు. ఈ ఉచిత కంటి పరీక్షల పట్ల గ్రామ ప్రజలు జయన్న ఫౌండేషన్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## నేదురి వినయ్ కి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మిత్రులు



**వేములవాడ జూన్ 05 ( మన వార్త ప్రతినిధి)**
వేములవాడ నే దురి వినయ్ కి తమ చిన్ననాటి మిత్రులు కుమ్మరి రమేష్ మిత్ర బృందం ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు నేదూరి వినయ్ ఆయురారోగ్యాలతో జీవించాలని మనస్ఫూర్తిగా వారి మిత్ర బృందం కోరుకున్నారు

## సెల్ ఫోన్లు అందజేత..



**జమ్మికుంట/ఇల్లందకుంట, జూన్ 05( మన వార్త ప్రతినిధి):**
పోగొట్టుకున్న సెల్ ఫోన్లను పోలీసులు బాధితులకు అందజేశారు.సిరిసేడు కు చెందిన బీసు తిరుపతి,బాబు జానీ, ఏనుగుల క్రాంతి, జమ్మికుంట కు చెందిన బొల్లా రాజు లు తమ సెల్ ఫోన్లు పోయాయని ఇల్లందకుంట పోలిస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి సెల్ ఫోన్లను స్వాధీనము చేసుకొని గురువారం జమ్మికుంట రూరల్ సీఐ కె. కిషోర్, ఇల్లంతకుంట ఎస్సై పి. దీపక్ కుమార్ చేతుల మీదుగా సి.పి. కరీంనగర్ ఆదేశాల మేరకు ఫిర్యాదుదారులకు అందజేశారు.

## మా మూడు వందల కుటుంబాల ఇండ్ల స్థలాల పట్టా భూమి అక్రమ పట్టాకు గురైంది



**- భూ భారతి సదస్సులో దళిత కాలనీ వాసులు ఫిర్యాదు...**

**జమ్మికుంట, జూన్ 05( మన వార్త ప్రతినిధి):**
మా మూడు వందల కుటుంబాల ఇండ్ల స్థలాల పట్టా భూమి,అక్రమ పట్టాకు గురైందని,వెంటనే తమ సమస్యను పరిష్కరించాలని,గురువారము దళిత కాలనీ వాసులు గ్రామంలో ఏర్పాటు చేసిన భూ భారతి సదస్సులో రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా దళిత కాలనీవాసులు మాట్లాడుతూ తమకు గ్రామ శివారులో సర్వే నెంబర్ 169 లో 2.31 గుంటల ఇండ్ల స్థలాల పట్టా భూమి కలదని దానిని తమ గ్రామానికి చెందిన నిమ్మకాయల నర్సయ్య తండ్రి మల్లయ్య అక్రమ పత్రాల సృష్టించి గ్రామ పంచాయతీ ధృవీకరణ పత్రం ఆధారంతో ధరణిలో అక్రమ పట్టా చేసుకున్నాడని తెలిపారు.ధరణితో మా దళిత కుటుంబాల బ్రతుకులు దరిద్రంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు.దీనిపై తాము గత మూడు సంవత్సరాల నుండి అలుపెరుగని పోరాటం చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి అక్రమ పట్టా చేసుకున్న నిమ్మకాయల నర్సయ్య తండ్రి మల్లయ్య పేరును,భూ రికార్డుల నుంచి తొలగించి,తిరిగి తమ దళిత కాలనీ పేరు మీద పట్టా మార్పిడి చేయాలని వేడుకున్నారు.

## భూ భారతి రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి



**జమ్మికుంట, జూన్ 05( మన వార్త ప్రతినిధి):**
భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి అని భూ భారతి రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జమ్మికుంట మండల తహసిల్దార్ తెలిపారు.జమ్మికుంట మండలం తనుగుల గ్రామంలో గురువారం తహసిల్దార్ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రెవెన్యూ సదస్సులో వివిధ భూ సమస్యలపై గ్రామ రైతుల వద్ద నుండి 123 దరఖాస్తులు వచ్చినట్లు తహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నల్ల వెంకట రెడ్డి, నాయబ్ తహశీల్దార్ శ్రీనివాస్ ,గిర్దావర్లు సత్యనారాయణ,శంకర్, ఎం పీ ఓ లు,సర్వేయర్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన తరగతి గదుల నిర్మాణానికి సహాయం



**జమ్మికుంట, జూన్ 05( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నూతనంగా నిర్మిస్తున్న తరగతి గదుల నిర్మాణానికి పట్టణంలోని ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు, శ్రీవిద్యారణ్య ఆవాసవిద్యాలయం జమ్మికుంట సమితి అధ్యక్షులు డాక్టర్ చిట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి రూ, 2,50,000 ల చెక్కును పాఠశాల సమితికి అందజేశారు.డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి సరస్వతీ మాత కృప ఎల్లవేళలా ఉండాలని పాఠశాల సమితి మరియు ప్రబంధకారిణి సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.